'ఆ త్మీయ భరోసా'లో అనర్హులకు పెద్దపీట

● రామకిష్టయ్యపల్లిలో అధికారులను నిలదీసిన గ్రామస్తులు ● రుణమాఫీ చేయకుండా గ్రామసభ ఎలా పెడుతారంటూ ఆగ్రహం ● అనర్హుల జాబితా తొలగించాలని పట్టుబట్టిన కాంగ్రెస్ నాయకులు

ధన్వాడ, జనవరి 22: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వ హిస్తున్న ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో అన ర్హులకు పెద్దపీట వేశారంటూ మండలంలోని రామకిష్టయ్య పల్లి గ్రామసభలో గ్రామస్తులు అధికారులను నిల దీశారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసాలోని లబ్ధిదారుల పేర్లను ఈజీ ఎస్ అధికారులు చదువుతుండగా కాంగ్రెస్ పార్టీకే చెందిన మాజీ సింగిల్‌విండో చైర్మన్ నిరంజన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ మాధవరెడ్డి, నాయకులు శ్రీనివా స్‌రెడ్డి, రాజు, శివారెడ్డి, ఖాజాపాషా, దామోదర్ రెడ్డి తోపాటు పలు వురు జాబితా లోని అనర్హుల పేర్లను తొలగించాలని పట్టు బట్టారు. ఆత్మీయ భరోసా జాబితా ఏ ప్రాతిపదికన రూపొందించా రని అధికారులను ప్రశ్నించారు. పంచాయతీ కార్యదర్శి యశోద ఎవరికీ తెలుపకుండా ఇష్టానుసారంగా జాబితాను రూపొందించినట్లు ఉందని.. ఆమె తీరుపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ యువజన నాయకుడు రాజు కార్యదర్శితో వాగ్వా దానికి దిగారు. గందోరగోళం మధ్య అధికారులు గ్రామసభను నిర్వ హించారు.


బండగొండలో గ్రామసభలో అధికారులను ప్రశ్నిస్తున్న గ్రామస్తులు

ఆరు గ్యారెంటీలపై నిలదీసిన ప్రజలు

పాలమూరు, జనవరి 22: మహబూబ్‌నగర్ రూరల్ మండలంలోని ఓబులాయపల్లిలో బుధవారం నిర్వ హిలచిన గ్రామసభలో గ్రామప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తామన్న ఆరు గ్యారెంటీలపై మండల అధికారులను నిల దీయగా అధికారులు నోరెళ్ల బెట్టారు. సభలో గ్రామ కాంగ్రెస్ నాయకులు, ప్రజలకు వాగ్వాదం చోటుచేసుకున్నది. గ్రామ నాయకులు సర్దిచెప్పగా ఎంపీడీవో కరుణశ్రీ జోక్యం చేసు కొని గ్రామసభను ప్రశాంతంగా నిర్వహించుకుందామని ప్రజలకు సూచించారు.

కొనసాగుతున్న గ్రామసభలు

నారాయ ణపేట రూరల్, జనవరి 22: పేట మండలంలోని బండగొండ, అప్పిరెడ్డిపల్లి, శాసన్‌పల్లి, ఏక్లాస్‌పూర్, లక్ష్మీ పూర్, అంత్వార్‌లో బుధవారం గ్రామసభలు నిర్వహిం చారు. బండ గొండ, అప్పిరెడ్డిపల్లి, శాసన్‌పల్లిలో గ్రామస్తులు తమ పేర్లు జాబితాలో ఎందుకు రాలేదని ప్రశ్నించారు.

మరికల్ మండలంలో..

మరికల్, జనవరి 22: మండలంలోని పెద్దచింతకుంట, అప్పంపల్లి, పూస క్రాస్, చిత్తనూర్‌లో బుధవారం గ్రామస భలు నిర్వ హిలచారు. ఆయా గ్రామల్లో అధిక సంఖ్యలో రేష న్‌కార్డులకు ప్రజలు దరఖాస్తులు చేసుకున్నారు. ఎంపీడీవో కొండన్న, తాసీల్దార్ అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

పేదలకు విద్య, వైద్యానికి పెద్దపీట

● వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ

దేవరకద్రలో 100 పడకల దవాఖాన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న మంత్రి, చిత్రంలో ఎమ్మెల్యే, కలెక్టర్, ఎస్పీ

దేవరకద్ర, జనవరి 22: నిరుపేదలకు విద్య, వైద్యం అందించేందుకు ప్రభు త్వం పెద్దపీట వేస్తుందని వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. బుధవారం దేవరకద్రలో రూ. 35కోట్లతో 100 పడకల దవాఖాన నిర్మా ణానికి శంకుస్థాపన చేశారు. ఈ సంద ర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడారు. దేవరకద్రలో దవా ఖానను ఏడాదిలో నిర్మించి ప్రజలకు అందుబా టులోకి తీసు కొస్తామన్నారు. ప్రతి 30కిలోమీటర్ల దూరంలో ట్రామా కేర్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. మహబూ బ్‌నగర్ జిల్లా కేంద్రంలోని జన రల్ దవాఖానలో త్వరలో ఎంఆర్ఐ సేవలను ప్రారం భిస్తామన్నారు. జానం పేట వద్ద ట్రామా సెంటర్, సీసీకుంట, పేరూర్ పీహెచ్‌సీలను సీహెచ్‌సీలుగా మార్చాలని, కౌకుంట్ల మండల కేంద్రా నికి దవా ఖాన, అంబులెన్స్‌ను మంజూ రు చేయాలని ఎమ్మెల్యే జీఎమ్మార్ మంత్రిని కోరారు. కార్యక్రమంలో కలె క్టర్ విజ యేందిర బోయి, వైద్యశాఖ అధి కారులు పాల్గొన్నారు.

అర్హులకు పంచుతాం

భూత్పూర్, జనవరి 22: ప్రభుత్వ ఫలాలను అర్హులకు పంచుతామని జిల్లా ఇన్‌చార్జి మంత్రి దామోదర రాజనర సింహ అన్నారు. బుధవారం మండలం లోని కప్పెటలో ఎమ్మెల్యే జీఎమ్మార్ అధ్య క్షతన నిర్వహించిన గ్రామసభకు మంత్రి హాజరై మాట్లా డారు.

డయాలసిస్ సెంటర్ ప్రారంభం

ఊట్కూర్, జనవరి 22 : మక్తల్ పట్ట ంలోని సర్వే నెంబర్ 916, 917లో పదే కరాల ప్రభుత్వ స్థలంలో 150 పడకల దవా ఖన నిర్మాణానికి ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, కలెక్టర్ సిక్తా పట్నాయక్‌తో కలిసి భూమిపూజ చేశారు. అనంతరం స్థానిక ప్రభుత్వ దవాఖానలో డయాలసిస్ సెం టర్‌ను మంత్రి ప్రారంభించారు. కార్యక్ర మంలో అదనపు కలెక్టర్ బెన్‌షాలం, ఎస్పీ యోగేశ్‌గౌతం పాల్గొన్నారు.

పోలీస్ పహరాలో మంత్రి సభ

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ర్వహి స్తున్న గ్రామ సభలు రసాభాసగా మారు తున్నాయి. లబ్ధిదారుల జాబితాలో అనర్హుల పేర్లను ఎక్కించారని ప్రజలు గ్రామసభలకు హాజ రై ప్రజాప్రతిని ధులు, అధికారులను నిలదీస్తున్నారు. బుధవారం మక్తల్ మండలం కాచ్‌వార్ లో నిర్వ హిలచిన గ్రామసభలో వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజన ర్సింహ పాల్గొన్నారు. ప్రజల నుంచి నిర సన వ్యక్తమ వుతుందోనన్న అనుమా నంతో ముందస్తు చర్యల్లో భాగంగా భారీ సం ఖ్యలో పోలీసులు మోహరించి సభ ను నిర్వహించేం దుకు శ్రమ పడ్డారు. ఎస్పీ యోగేశ్‌గౌతం, పేట డీఎస్పీ లింగ య్య ఏర్పాట్లను పర్య వేక్షించారు.

విడుతలవారీగా లబ్ధిదారుల ఎంపిక

● మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

పద్మావతికాలనీలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

మహబూ బ్‌నగర్ మున్సిపాలిటీ, జన వరి 22: స్క్రూట్నీ తర్వాత విడుతల వారీగా లబ్ధిదారులను ఎంపిక చేస్తామని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివా స్‌రెడ్డి అన్నారు. బుధవారం మున్సిపాలి టీలోని 7, 13, 19, 20, 28వార్డుల్లో నిర్వహించిన వా ర్డుసభలకు హాజరై మాట్లా డారు.అనం తరం పట్టణంలోని పలు వార్డుల్లో అభి వృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. కార్యక్ర మాల్లో మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌కుమా ర్‌గౌడ్, ముడా చైర్మన్ లక్ష్మణ్‌యాదవ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సిం హారెడ్డి, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

ఘనంగా రాములోరి కల్యాణం

సీతారాముల శోభాయాత్రలో పాల్గొన్న అర్చకులు

మహబూబ్‌నగర్, మెట్టుగడ్డ, జనవరి 22 : అయోధ్య శ్రీరామ పట్టా భిషేక వార్షి కోత్సవం పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని వేంకటేశ్వర కాలనీ ఉన్న శ్రీ లక్ష్మీ హయగ్రీవ ఆలయంలో సీతారామ క ల్యాణ మహోత్సవం అంగరంగ వైభ వంగా జరిగింది. బుధవారం సాయం త్రం సీతారాముడి శోభా యాత్ర కనుల పం డువా నిర్వ హిలచారు. కార్యక్రమంలో సేవా సమితి అధ్య క్షులు గోవర్ధన్ శర్మ, రామారావు, గోపాలకృష్ణ మోహన్‌కు మార్ చారి, రాధిక పాల్గొన్నారు.

PUBLIC NOTICE
Date: 22-01-2025
It is hereby noticed to the general public that M. Manemma W/o M.Rama Chandraiah, resident of Bandameedipally, Mahabubnagar municipality has lost her original registered document nos.2402/2009 & 2794/1992 (link documents) of her property i.e., plot no.29, in sy no.661, extent 200.00sq.yards, bounded as East: plot no.27, West: plot no.31, North: Plot no.28, South: 20 feet road, situated at Bandameedipally, Mahabubnagar municipality through registered sale deed no.9233/2022 from its previous owner, while she was traveling from Palkonda to Bandameedipally on 13-01-2025 by auto on the way in the limits of Bandameedipally, she found missing her original registered link documents. If the above said documents are found in the possession of anybody or got any objections, rights or claims, they shall approach the undersigned within (7) days. If no such claims are received, deeming that there are no objections, rights or claims over the said property and the said deed is really lost and that any further subsequent claims / rights will not be entertained.
T. CHANDRA SHEKAR, Advocate & Notary, H.No. 4-11-25, Ramnagar, I- Town, Police Station, Mahabubnagar Cell: 9396321776

బహిరంగ హెచ్చరిక
ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది నా క్లయింట్ ఎ.అర్చన తండ్రి శోభనాద్రి ఎ.సత్యనారాయణ నివాసం కూకట్ పల్లి. హైదరాబాద్ గారి తరపున తెలియజేయునది ఏమనగా! ఎ.అర్చన తను తేది: 09-01-2025 రోజున మహ బూబ్‌నగర్ బస్‌స్టాండ్ నుండి ఆటోలో జడ్చర్ల కొత్త బస్‌స్టాండ్ కు వచ్చిన తరువాత తను బ్యాగును గమనించగా. కనిపించలేదు. అందులో తన ఒరిజినల్ పదవ తరగతి మెమో (రూల్‌నెం. 1428569). ఇంటర్మీ డీయట్ ఒరిజినల్ మెమో (ఆ.నెం. 0917310590) కనిపించలేదు. దయచేసి ఎవరికైనా ఇట్టి బ్యాగు తో పాటు పైన తెలిపిన సర్టిఫికెట్‌లు లభించినచో ఈ క్రింద తెలిపిన అడ్రస్సుకు అందించగలరు.
తేది: 22-02-2025
ASEELL MURRALII KRISHNA RAO B.Com., LL.B.,
ADVOCATE - NOTARY
9-65, Rangarao Thota, Jadcherla
Mahabubnagar - 509301 (T.S)
Cell : 7386181212

అధికారులను నిదీస్తున్న ప్రజలు

మహ్మ దాబాద్, జనవరి 22: ప్రజాపాలన పెట్టి ఏడా డైనా పథకాలు అమలు చేయలేదని గ్రామసభల్లో అధికారులను ప్రజలు నిదీస్తు న్నారు. బుధవారం మండలంలోని గాధిర్యాల్, దేశాయిపల్లి, గువ్వనికుంట, ధర్మాపూర్, చిన్నా యిపల్లిలో గ్రామసభలు నిర్వ హిలచారు. ప్రజా పాలనలో రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు స్వీకరించి ఏడాది పూర్తయిందని ఇప్ప టివరకు పథకాలు అమలుకాలేదని, ఆయా గ్రామాల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. మళ్లీ గ్రామసభల పేరిట పథకాలను ముందుకు తీసు కొచ్చి వందలమంది లబ్ధిదారులుల పేర్లు లిస్టులో చదివి అందులో ఎవరికి ఇస్తారని క్లారిటీ లేదని గ్రామస్తులు పేర్కొం టున్నారు. గాధిర్యాల్‌లో ప్రభుత్వ పథకాలపై అధికారులను అడుగుతుంటే కాంగ్రెస్ పార్టీ నాయ కులు అధికారులను సమాధానాలు చెప్పనీయకుండా వారే అడ్డుకుం టా రని ఆరో పిలచారు. కార్యక్రమాల్లో తాసీల్దార్ తిరుపతయ్య, ఏవో నరేం దర్, పీఆర్ ఏఈ మతిన్, సర్వేర్ గోపాల్, ఆయా గ్రామాల పంచా యతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

గాధిర్యాల్‌లో అధికారులతో మాట్లాడుతున్న గ్రామస్తులు

గ్రామసభల్లో నిరసనలు.. నిల దీతలు

జడ్చర్ల, జనవరి 22: ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల ఎంపికకు జడ్చర్ల మండలంలోని గ్రామాల తోపాటు మున్సిపాలి టీలోని వార్డుల్లో గ్రామ, వార్డు సభల్లో అర్హులైన లబ్ధిదారుల పేర్లు జాబితాలో రాకపోవడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. జడ్చర్ల మండలంలో ఆరు టీంలు, మున్సిపాలిటీలో 4టీంలను ఏర్పాటు చేసి ఉదయం, మధ్యాహ్నం ఒక్కో ప్రాంతంలో గ్రామసభలను నిర్వహించారు. మాచారంలో గుంట భూమి లేకున్నా ఇందిరమ్మ భరోసాలో తమపేర్లు లీస్టులో రాలేదని, భూమి ఉన్నవారికి లీస్టులో పేర్లు వచ్చాయని అధికారులను ఈజీఎస్ కూలీలు పశ్నించారు. ఇందిరమ్మ ఇండ్ల లీస్టులో ఇండ్లు ఉన్నవారి పేర్లు వచ్చాయని, చర్లపల్లిలో ఒక్కో ఇంట్లో రెండు ఇండ్లు వచ్చాయని ఆందో శన వ్యక్తం చేశారు. కార్యక్రమాలలో తాసీల్దార్ బ్రహ్మం గౌడ్, మున్సి పల్ కమిషనర్ లక్ష్మారెడ్డి, ఏపీడీ, ఏవో గోపీనాథ్, ఏఈవో శారద, మున్సిపల్ చైర్‌పర్సన్ పుష్పలత, కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీలపై నిలదీత

మిడ్జిల్, జనవరి 22: కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది దాటినా 6గ్యారెంటీలను ఎందుకు అమలు చేయడంలేదని ప్రజలు అధికారులను నిలదీశారు. బుధవారం మండలంలోని వాడ్యాల గ్రామసభలో అధికారులు రేషన్ కార్డుల జాబితా, ఇందిరమ్మ ఇండ్ల జాబితాను చదివి విని పిలచారు. రెండు లక్షల రుణమాఫీ ఇంతవరకు ఎందుకు చేయలేదని రైతులు అధికారులను నిల దీశారు. అర్హులైన లబ్ధి దారులను గ్రామసభలోనే ఎంపిక చేస్తామని మండల ప్రత్యేక అధికారి వెంక ట్రేశ్వర్లు తెలిపారు. జాబితాలలో పేరు లేని వారు దరాఖాస్తు చేసు కోవచ్చని సూచించారు. కార్యక్రమంలో తాసీల్దార్ రాజు, ఎంపీడీవో గీతాంజలి, వివిధ శాఖల అధికారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

మాచారంలో ఆత్మీయ భరోసాపై నిలదీస్తున్న మహిళలు

ఉపశమనానికే దరఖాస్తుల స్వీకరణ!

మూసాపేట, జనవరి 22: రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాల అమలు కోసం చేపట్టిన గ్రామసభల్లో ప్రజల నుంచి వ్యతిరేకతను తగ్గించి వారికి ఉపశమనం కలి గించడానికే అధికారులు దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. మూసాపేట మండల కేంద్రంతోపాటు, పోల్కంపల్లి, కొమిరెడ్డిపల్లి, తుంకినీ పూర్‌లో బుధవారం ప్రజాపాలన గ్రామసభలు నిర్వ హిలచారు. ఆయా గ్రామాల్లో గ్రామసభలు ప్రారంభం కాగానే ముందస్తుగా రేషన్‌కార్డుల జాబితాను చదివి విని పిలచారు. ఆయా గ్రామాల్లో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తూ తమ పేర్లు ఎందుకు రాలేదని, ఎన్నిసార్లు దరఖాస్తులు ఇవ్వాలని నిలదీశారు. కార్యక్రమంలో ఎంపీడీవో కృష్ణయ్య, తాసీల్దార్ రాజు, ఎంపీవో అనురాధ, ఆయా శాఖల అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

మూసాపేటలో రేషన్‌కార్డు రాలేదని నిలదీస్తున్న వెంకటేశ్

బలీదుపల్లిలో తిరగబడ్డ జనం

మూసా పేట(అ డ్డాకుల), జనవరి 22: వనపర్తి నియో జకవర్గం, అడ్డాకుల మండలంలోని బలీదుపల్లిలో బుధ వారం నిర్వహించిన గ్రామసభలో ప్రజలు అధికారులపై తిరగ బడ్డారు. ప్రజలతోపాటు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కూడా అసహనం వ్యక్తం చేస్తూ అధికారులను నిలదీ శారు. ప్రజాపాలన పేరుతో దర ఖాస్తులు తీసు కోవడం తప్పితే ఏం మంజూరు చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. భూమి లేని ఉపాధి కూలీలకు రూ.12వేలు జాబితా అర్హులైన వారి పేర్లు లేవని, లిస్టు ఎలా తయారు చేశారని నిలదీశారు. మీకు ఓటు వేసినం దుకు మా చెప్పుతో మేమే కొట్టు కోవాలని ఆగ్ర హలతో ఊగిపో యారు. ఇల్లులేని వారిని వదిలేసి మీ ఇష్టానుసారంగా జాబితాను తయారు చేసుకున్నారని విమర్శించారు. రైతుభరోసా లేదని, అమ్మిన వడ్లకు బోనస్ రాలేదని ఆరో పిలచారు.

బలీదుపల్లిలో అధికారులను నిలదీస్తున్న ప్రజలు

రూ.4వేల పింఛన్ ఎక్కడా?

● కారూర్‌లో అధికారుల నిలదీత
● తీగల్‌పల్లిలో ఆత్మీయ భరోసాపై రగడ
● కేశవరావుపల్లిలో వృద్ధుడిపై తాసీల్దార్ గుర్రు

నవాబ్‌పేట, జనవరి 22: నెలనెలా రూ.4వేల పింఛన్ ఇస్తమన్నరు.. అవి ఎక్కడ పాయే.. ఏడాదికి రూ.15వేల రైతుభరోసా ఇస్తామన్నారు.. అవి కూడా నేటికీ రాలేవు.. పథకాల కోసం గతంలో పలుమార్లు దర ఖాస్తులు చేసుకున్నాం.. నేటికీ రాలేవు.. ఇప్పుడొచ్చి మళ్లీ దరఖాస్తు చేసుకోమం టున్నారెం దుకు.. అంటూ మండలంలోని కారూర్ గ్రామస్తులు అధికారులపై తీవ్ర విస్మయం వ్యక్తం చేశారు. కారూర్‌లో బుధవారం ఎంపీ డీఓ జయరామ్‌నాయక్ ఆధ్వర్యంలో ప్రజాపాలన గ్రామసభ నిర్వహించారు. గ్రామసభ ప్రారంభంలో లబ్ధిదారుల జాబితా చదువుతుండగానే గ్రామస్తులు ఒక్కసారిగా ఆక్షేపించారు. గతంలో అనేకసార్లు దర ఖాస్తు చేసుకున్నామని.. వాటిని నేటికీ మంజూరు చేయలేదు. ఈ మీటింగ్‌లోనైనా లబ్ధిదారుల పేర్లు వస్తా యనుకుంటే మళ్లీ వచ్చి దర ఖాస్తు చేసుకున్నవారి జాబి తానే ఎందుకు చదువుతున్నారని ధ్వజమెత్తారు. లబ్ధి దారుల ఎంపిక ఎప్పుడు చేసి.. తమకు లబ్ధి చేకూరు స్తారని నిలదీశారు. తీగల్‌పల్లిలో ఆత్మీయ భరోసాపై అభ్యంతరం వ్యక్తం చేశారు. భూమి ఉన్నవారి పేర్లే జాబితాలో వచ్చాయని ధ్వజమెత్తారు. ఇతర పథకా ల్లోనూ అనర్హుల పేర్లే వచ్చాయంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. కేశవరా వుపల్లిలో సభ ప్రారంభంలో గ్రామా నికి చెందిన హన్మయ్య అనే వృద్ధుడు ఎన్నిసార్లు దర ఖాస్తులు తీసుకుంటారని ప్రశ్నించ డంతో తాసీల్దార్ శ్రీనివాస్ గుర్రుమ న్నారు. ఇక్కడ అనవసర మాటలు మాట్లాడకు.. గమ్మున కూర్చోమని ఆగ్రహం వ్యక్తం చేశాడు. అనంతరం పోమాల, దాయపంతులపల్లి తదితర గ్రామాల్లో గ్రామసభలు నిర్వ హిలచారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి శంకరాచారి, ఎంపీడీవో జయరామ్‌నా యక్, డీటీ గాయత్రి పాల్గొన్నారు.

కారూర్‌లో అధికారులను చుట్టుముట్టిన గ్రామస్తులు

తూతూ మంత్రంగా గ్రామసభ

మక్తల్, జనవరి 22 : గ్రామాల్లో నిర్వ హిస్తున్న గ్రామ సభలు అధికారులు తూతూ మంత్రగా నిర్వ హిస్తున్నారని ప్రజలు ఆవే దన వ్యక్తం చేస్తున్నారు. గ్రామసభలకు పూర్తి సమాచారంతో రావాల్సి అధికారులు వివరాలను వెల్ల డించక పోవడంతో ప్రజలు తిరగబడుతున్నారు. దీంతో ఏమి చేయలో తోచక వెను తిరి పో తున్నారు. ప్రజలు గ్రామసభను బహిష్కరిస్తున్నారు. మండలం లోని రుద్ర సముద్రం, పంచదేవ్‌పాడు, సంఘంబండ, గుడిగండ్ల గ్రామాల్లో బుధవారం గ్రామ సభను నిర్వహించారు. రుద్ర సము ద్రంలో లబ్ధిదారుల జాబితాలో గ్రామానికి సంబంధించి పూర్తి సమాచారం లేక పోడంతో గ్రామస్తులు అధికారులను ప్రశ్నిం చారు. దీంతో జవాబు చెప్పలేక అధికారులు వెను తిరిగారు. మక్తల్ మున్సిపాలి టీతోపాటు నర్వ మండలంలో కూడా అధికా రులు లబ్ధిదారులను తప్పుదోవ పట్టించే విధంగా ప్రవర్తించారు. కేవలం కాంగ్రెస్ పార్టీ వారికే ప్రభుత్వ పథకాలు ఇస్తారా అలా గైనా సమాచారం లేకుంటే ఎలా అని ఆధికారుల తీరుపై గ్రామ స్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

మాగనూర్‌లో అధికారులతో వాగ్వాదానికి దిగిన ప్రజలు

పోలీసుల పహరాలో గ్రామసభలు

మాగనూరు, జనవరి 22 : మండలకేంద్రంతోపాటు తాలం కేరి, ఉజ్జలి, ఓబులాపూర్ గ్రామాల్లో కొనసాగుతున్న గ్రామస భలు రసాభాసంగా సాగుతున్నాయి. మండలకేం ద్రంలో నిర్వ హించిన గ్రామసభలో అధికారులు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద 13మందిని ఎంపిక చేయగా వారి వివరాలు వెల్లడిం చక పో వడంతో అందులో ఏ ఒక్కరూ అర్హులు కారని అధికారులపై ప్రజ లు మండిపడ్డారు. ఉజ్జలిలో 488మంది గ్రామస్తులను ఇంది రమ్మ ఇండ్లకు అర్హులుగా గుర్తిస్తే అధికారులు మాత్రం గ్రామస భలో 273మందిని చూపిం చడం ఏంటని మిగతా వారు ఏమైన ట్లని కాంగ్రెస్ నాయకులే అధికారులను నిలదీశారు. ఓబులాపూర్ గ్రామసభను ట్రైనీ కలెక్టర్ గరిమ నరుల సందర్శించగా మాజీ సర్పంచ్ నారాయణ ఆధ్వర్యంలో గ్రామస్తులంతా బీటీ రోడ్డు వేయాలని కలిసి ట్రైనీ కలెక్టర్‌కు విన తిపత్రం అందజేశారు.

రసాభాసగా గ్రామ సభలు

కృష్ణ, జనవరి 22: మండలంలోని ముడుమాల, తంగిడి, కున్సి, ఐనా పూర్‌లో బుధవారం నిర్వ హిచిన గ్రామసభలు రసా భాసగా మారాయి. ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులకు అర్హత కలి గిన వారికి తప్పకుండా న్యాయం జరుగుతుం దని తాసీల్దారు వెంటేశ్ అన్నారు.

'రేషన్' దరఖాస్తులకు ఎగబడ్డ ప్రజలు

హన్వాడ, జనవరి 22: మండలంలోని రామన్నపల్లి, లిగ న్నపల్లి గుడ్డిమా లాపూరం, హన్వాడ, చిన్నదర్‌పల్లిలో ఇంది రమ్మ ఇండ్లు, రైతు భరోసా, రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలపై బుధవారం నిర్వహించిన గ్రామ సభలో రేషన్‌కార్డుకు వచ్చిన పేర్లు అధికారులు చది వి తరు వాత పేర్లు రానివారు ఉంటే వెంటనే మళ్లీ దర ఖాస్తు ఇవ్వా లని చెప్పడంతో ఒక్కసారి ఆయా గ్రామాల ప్రజలు అధికారు లకు ఎగబడి ఒకరిపై ఒకరు పడుకుంటూ దర ఖాస్తులు ఇస్తు న్నారు. మిగతా పథకలపై అధికారులు లబ్ధిదారుల పేర్లు చద వకుండానే సభను ముగించారు. చిన్నదర్‌పల్లిలో వివిధ పథ కాలకు దరఖాస్తు రాసుకోవడం కోసం గ్రామస్తులు తీవ్ర ఇబ్బం దుకు పడ్డారు. హన్వాడలో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ అని తిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ.. ఇది నిరంతర ప్రక్రియ ఎప్పుడైనా దర ఖాస్తు చేసు కోవచ్చని, ప్రతిఒక్కరికీ పథకాలు వస్తాయన్నారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, పార్టీల నాయకులు పాల్గొన్నారు.

బాలికల గురుకులంలో కలెక్టర్ బస

మక్తల్, జనవరి 22: సాంఘిక సంక్షేమ బాలికల రెసిడెన్షి యల్ పాఠశాల, కళాశాల లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థిను లకు పోషకాలతో కూడిన నాణ్య మైన భోజనాన్ని అందించా లని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. నియోజకవర్గకేం ద్రంలో ఉన్నటువంటి ఊట్కూరు సాంఘిక సంక్షేమ శాఖ బాలికల రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలను బుధవారం రాత్రి కలెక్టర్ తనిఖీ చేసి బస చేశారు. ఈ సందర్భంగా కళా శాల, పాఠశాలలో పదో తరగతి విద్యార్థులు, శిక్షణ కలెక్టర్‌తో కలిసి విద్యార్థులకు వండి భోజనాన్ని తిని పరిశీలించారు. పాఠ శాలలో ఏవైనా వసతులు అవసరం ఉంటే నివేదిక తయారు చేసి అందించాలని తాసీల్దార్ సతీశ్‌కుమార్, ఎంపీడీవో రమేశ్, మున్సిపల్ కమిషనర్ భోగేశ్వర్‌కు కలెక్టర్ ఆదేశిం చారు. కలెక్టర్ వెంట శిక్షణ కలెక్టర్ గరిమ నరుల ఉన్నారు

విద్యార్థినులతో కలిసి భోజనం చేస్తున్న కలెక్టర్

రూ.70కోట్లతో మౌలిక వసతులు

● జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

జడ్చర్ల, జనవరి 22: నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠ శాలల్లో వచ్చే రెండేళ్లలో రూ.70కోట్లతో మౌళిక సదుపా యాలు కల్పించి అభివృద్ధి చేస్తామని జడ్చర్ల ఎమ్మెల్యే అని రుధ్‌రెడ్డి అన్నారు. బుధవారం జడ్చర్లలోని ప్రేమ్‌రంగా గా ర్డెన్స్‌లో మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు ప్రేరణ కార్యక్రమం నిర్వ హిలచారు. కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లా డారు. 8, 9, 10వ తరగతి విద్యార్థుల కోసం గణితం, ఫిజిక్స్, బయోలజి, సోషయల్ పాఠ్యాంశాలకు డిజిటల్ కంటెం ట్‌ను తయారు చేయిస్తున్నట్లు తెలిపారు. పాఠశాలలో భవనాలు, ఫర్నీ చ్ మౌళిక సదుపా యాల ఏర్పాటుకు రూ.70కోట్లు అవసర మౌ తాయని, ఇంత పెద్ద మొత్తాన్ని ప్రభుత్వం నుంచి తీసు కురావడం కొంత కష్ట మేనని.. అందుకే పోలేపల్లి సెజ్‌లోని పరిశ్రమల నుంచి సీఎస్ఆర్ పథకం ద్వారా రూ.70కోట్లను సమీకరిం చనున్నామని తెలిపారు. ఇందుకోసం ఈనెల 28వ తేదీన పరిశ్రమల నిర్వా హకులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేస్తున్నామన్నారు. సమావేశంలో ఎంఈవో మంజు లాచేవి, హెచ్ఎంలు తదితరులు ఉన్నారు.

డిజిటల్ పుస్తకాలను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

పేదలందరికీ సంక్షేమ పథకాలు

బాలానగర్, జనవరి 22: అర్హులైన పేదలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలని ఎమ్మెల్యే అనిరు ధ్ రెడ్డి అన్నారు. బుధవారం బాలానగర్ మండలంలోని కేతి రెడ్డిపల్లి, చింతకుంటతండా గ్రామాల్లో నిర్వ హిలచిన గ్రామ సభల్లో ఆయన పాల్గొన్నారు. మండలంలోని ఉడిత్యాల, వీర న్నపల్లి, బోడ జానం పేటలో గ్రామసభలను నిర్వహించారు.

అమెరికాలో జేపీఎన్‌సీఈ పూర్వవిద్యార్థుల సంబురాలు

మహబూ బ్‌నగర్ కలెక్టరేట్, జనవరి 22: జయప్ర కాశ్ నారాయణ ఇంజినీరింగ్ కళాశాల 2004 బ్యాచ్ పూర్వ విద్యార్థులు బుధవారం ఆమెరికాలో సంబు రాలు జరుపుకొన్నారు. మహబూ బ్‌నగర్ గ్రామీణ మండలం ధర్మాపూర్ సమీపంలోని జేపీఎన్‌సీఈలో విద్యా భ్యాసం పూర్తి చేసి అమెరికాలో స్థిరప డి విద్యా ర్థులు తాము చదివిన కళాశాల టీషర్టులు ధరించి అధ్యా పకులతో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ రోజు ఉన్నత హోదాలో నిలవడానికి కార ణమైన కళాశాల గొప్పతనాన్ని ఎప్పటికీ గుర్తిం చకుంటామని తెలిపినట్లు కళాశా